# దేవునితో నా దైనిక నడక

# 6

## హృదయం

దైనిక నడకకు ఒక దైనిక ప్రశ్న ఉంది: "నా హృదయం దేవునితో సరిగా ఉందా?" సమస్యకు కేంద్రం హృదయమే. మనలో ఏమున్నది అనే దానితో పోలిస్తే – మనముందు ఏమున్నది, మన వెనుక ఏమున్నది అనేవి అల్పమైన విషయాలై ఉంటాయి. "హృదయపు పని" కష్టమైన పని. "నీ హృదయములోనుండి జీవధారలు బయలుదేరును కాబట్టి అన్నిటికంటె ముఖ్యముగా నీ హృదయమును భద్రముగా కాపాడుకొనుము" (సామె. 4:23). క్రైస్తవ్యము హృదయపు మతం. ఏదియెలాగున్నా, అటు యూదా మతంలోను యిటు క్రైస్తవ్యంలోను ప్రాథమిక విషయం – హృదయం (ద్వితీయో. 6:5; మత్తయి 22:36–38 చూడు). హృదయశుద్ధి గలవారు దేవుని చూచెదరు (మత్తయి 5:8). వారి హృదయాలు మంచివై నప్పుడు మాత్రమే మనుష్యులు మంచివారై యుంటారు (లూకా 6:45). దేవుని హృదయాను సారుడు దావీదేగాని సౌలు కాదు (1 సమూ. 13:14; అపొ. 13:22). "ఉపదేశ సారమేదనగా, పవిత్ర హృదయమునుండియు, మంచి మనస్సాక్షినుండియు, నిష్కపటమైన విశ్వాసమునుండియు కలుగు ప్రేమయే" (1 తిమోతి 1:5). పాపులకు ఒక హృదయం ఉండాలి – మార్చబడిన హృదయం ఉండాలి (2 కొరింథీ. 5:17; యిర్మీయా 31:33; యెహెజ్కేలు 11:19; 36:26).

నరుడు పై వేషాన్నిబట్టి తీర్పు తీర్చుతాడు; దేవుడు హృదయాన్ని చూస్తాడు (1 సమూ. 16:6, 7). హృదయము మనిషికి గురుతుగా ఉంటుంది. హృదయమనే ఈ అంగము లేఖనాల్లో జంతువులకు ఆరోపింపబడలేదు. మన హృదయాలను మనం కాపాడుకోవాలి: "హృదయము అన్నిటికంటె మోసకరమైనది, అది ఘోరమైన వ్యాధికలది, దాని గ్రహింపగలవాడెవడు?" (యిర్మీయా 17:9). "దేవా, నన్ను పరిశోధించి నా హృదయమును తెలిసికొనుము; నన్ను పరీక్షించి నా ఆలోచనలను తెలిసికొనుము" (కీర్తన. 139:23). అపవాది హృదయములలోనుండి సువార్తను ఎత్తికొనిపోతాడు (మత్తయి 13:19లో "విత్తువాని ఉపమానాన్ని" చూడు). క్రీస్తు యొక్క సమాధానం మన హృదయాలలో ఏలుతుందని పౌలు అన్నాడు (కొలస్సీ. 3:15). వేటితో దేవుని హృదయం పగిలిపోతుందో ఆ విషయాలతో మన హృదయాలు కూడా పగిలిపోవాలి. క్రైస్తవులకు "పరిశుద్ధమైన హృదయపు మంట" ఒక డోసు అనుదినం అవసరం (లూకా 24:32).

నేడు "హృదయం" "లోన" ఉంది. ముఖ్య విషయం "హృదయమని" అందరు అంగీకరిస్తారు, అయినా దాని విషయంలో గాఢమైన పరిశోధన యింకా జరుగలేదు.

ఇరవైయవ శతాబ్దంలో హృదయాన్ని గూర్చి వ్రాయబడిన "ప్రామాణిక" గ్రంథమేదీ లేదు! దాని గూర్చి మనం మాట్లాడుకుంటాం. అయితే దాన్ని గూర్చి తీవ్రంగా వెంటాడం. మనకు ఉద్వేగపు "అనుభవాలు" కావాలి. అయితే "హృదయం పొడవబడడం" మనకు యిష్టం ఉండదు (అపొ. 2:36-38). మనం అధ్యయనం చేసి, "హృదయ పూర్తిగా" జీవించాలి. మనకు సరియైన డాక్ట్రిన్ (సిద్ధాంతం) కావాలి మరియు సరియైన జీవితం కావాలి. లేఖనాలు, జ్ఞానం లేకుంటే హృదయాన్ని మనం మర్మ సిద్ధాంతానికీ మూఢ విశ్వాసానికీ మరియు విగ్రహారాధనకు కుదించివేస్తాం.

గనుక, మనం హృదయాన్ని గూర్చి చదువుదాం! హృదయం అనేది లేఖనాల్లో 822 సార్లు ప్రస్తావించబడినట్టు నేను చదివాను. ఇంత అధికంగా ఉపయోగించడం దాని మహత్తరమైన ప్రాముఖ్యతను సూచిస్తుంది. ఈ లేఖన భాగాలు హృదయం చేసే పనులను బయలుపరచుతాయి: (1) ఆలోచన, (2) చిత్తము మరియు (3) ఉద్వేగం. మన నాగరికత మరియు ఉద్రేకించు మన ఆలోచనకు భిన్నంగా, హృదయం యొక్క అత్యధికమైన పని ఉద్వేగం కాదు. కొన్ని ప్రయోగాలను గమనించు: (1) ఆలోచన, 204 సార్లు; (2) చిత్తము, 195 సార్లు; (3) ఉద్వేగము, 166 సార్లు.

హెబ్రీలో మనస్సుకు పదమే లేదు. హృదయం ఆలోచిస్తుంది, వివేచిస్తుంది, విశ్వసిస్తుంది. "ఒకని హృదయములో తానేమనుకొనునో అతడు అట్టివాడై యుండును" (సామె. 23:7ఎ; KJV). మన దైనిక నడక యొక్క గురి జ్ఞాన హృదయం కలిగియుండడం (కీర్తన. 90:12). ధర్మశాస్త్రము మన హృదయాలమీద వ్రాయబడి యుంటుంది (యిర్మీయా 31:33). శీలాన్ని గ్రహించడం హృదయం యొక్క ముఖ్యమైన పనియైయుంది. సొలొమోను ఎక్కువ మంది భార్యలను ప్రేమించాడు; వారు అతని హృదయాన్ని త్రిప్పివేశారు (1 రాజులు 11:1-4). దేవునినుండి సొలొమోను యొక్క హృదయం త్రిప్పివేయ బడినప్పుడు, అతడు తన హృదయాన్ని యితర దేవతలవైపు మల్చుకొన్నాడు. ఇది కేవలం కామాతురత మాత్రమే కాదు; అతడు తన నైతిక జ్ఞానాన్ని కోల్పోయాడు. భూమిమీద అత్యంత జ్ఞాన సంపన్నుడైన మనుష్యుడు తన జ్ఞానాన్ని కోల్పోయాడు! యౌవన రాజుగా సొలొమోను జ్ఞాన వివేకంగల హృదయం కొరకు ప్రార్థించాడు (1 రాజులు 3:5-10). తరువాత సొలొమోను ఈ వివేకాన్ని కోల్పోయాడు.

ముందు వాస్తవం (సత్యం), తరువాత విశ్వాసం, తరువాత ఫీలింగ్. ఫీలింగ్ వాస్తవాన్ని గాని, విశ్వాసాన్ని గాని ఎన్నడు నిర్ణయించకూడదు. ఏదియెలాగున్నా, లాజిక్‌కంటె గ్రహింపు బహు విశాలమైనది, లోతైనది. విశ్వాసము తర్క పద్ధతిలో ముగించే అభ్యాస నిర్ణయం కాదు. తలలను చేర్చడం ద్వారా నీవు హృదయాన్ని మార్చలేవు. మనం మన హృదయాలను నిలుపుకోవాలే కాని మన తలలను కాదు. ప్రత్యేకమైన ప్రశ్నలకు సరియైన జవాబులకంటె, స్వభావ లక్షణాలు అతి ప్రాముఖ్యమైనవి. మన హృదయాలు సరిగా ఉన్నప్పుడు మాత్రమే మన తలలు సరిగా ఉంటాయి. "నా హృదయం దేవునితో సరిగా ఉందా?" అని నిన్ను నీవే అడుగుకో.

# అభ్యాస సంబంధమైన

## (ఫిలిప్పీ. 4:4-13)

> "యెహోవా పర్వతమునకు ఎక్కదగినవాడెవడు? ఆయన పరిశుద్ధ స్థలములో నిలువదగినవాడెవడు? వ్యర్థమైనదానియందు మనస్సు పెట్టకయు కపటముగా ప్రమాణము చేయకయు నిర్దోషమైన చేతులును శుద్ధమైన హృదయము కలిగి యుండువాడే" (కీర్తన. 24:3, 4).

మనకందరికి వీడని విశ్వాసము, హద్దులులేని నిరీక్షణ, మృతిచెందని ప్రేమ కావాలి. సారవంతమైన విడువని, ప్రార్థనతో నింపబడిన బాంధవ్యం దేవునితో ఉండాలని మనం ఆకలిగా ఉంటాం. మనలో ఎక్కువ మందిమి "వట్టిగానే పరుగులిడుతున్నాం." అనుదినం! జీవితం నిరంతరపు అనుదినం. అనుదినం సింపుల్ ... అనుదినం కష్టం! మనలను ఎక్కువగా బాధించేది ఏది? "అద్దంలోని మనిషి" అనుదినం! మన భక్తిని తటాలున ఒక విపత్తులో కోల్పోము; అనుదినం దాన్ని పోగొట్టుకుంటాం. కొంచెం కొంచెంగా. ఆరోగ్యం బహు ఖరీదైన హై - టెక్ మాత్రలవలన రాదు; అనుదినం సరిగా భుజించడం, సరిగా నిద్రించడం, సరియైన వ్యాయామంవలన ... అనుదినం వస్తుంది! క్రమమైన విధానానికి మధ్య అనుదిన జీవితంలో ఆత్మసంబంధమైన భక్తి వస్తుంది. దేవుని స్వభావమే క్రమశిక్షణతో కూడింది. క్రమశిక్షణ అనుదినం ఉండాలి. వాడుకగా భుజించే భోజనాలు ఆశాభంగం కలిగించవు; మనమే వాడుక భోజనాలను తప్పిస్తాం. మనం దంపతులంగా, తల్లి దండ్రులంగా లేక పనివారంగా తప్పిపోము; మనం వ్యక్తులుగా తప్పిపోతాం. అడ్డదారులు ఏవీ లేవు, గారడీ గిమ్మిక్స్ ఏమీ లేవు; దానికేదో విశేష మార్గాలు లేవు. ఎదుగుదల దైనికమయ్యింది. తప్పుడు భక్తికి ఎదిగే దైవశాస్త్రం ఉండదు. తప్పించుకొనడంలో మనం మొనగాళ్లం; సహించడంలో తక్కువవారం. పట్టువీడకుండ అనుదినం ఉండాలి. జీవితం "కట్టు కథ" కాదు; యికమీదట "ఎప్పుడు సంతోషంగా" ఉండం. ఈ "మొదటివాటిని" గుర్తించు:

దేవునికి నీ హృదయంలో మొదటి స్థానమిమ్ము.
ప్రతి నిర్ణయంలో దేవునికి తొలి ఆలోచననిమ్ము.
దినములో దేవునికి మొదటి దినమునిమ్ము.
దేవునికి వారంలో మొదటి దినమునిమ్ము.
నీ జీవితంలో దేవునికి మొదటి భాగమునిమ్ము.

ఎక్కువ క్రమబద్ధమైన, ఎక్కువ విధేయతతో కూడిన, ఎక్కువ ఫలభరితమైన జీవితాన్ని అనుదినం యివ్వాలని ప్రభువైన యేసు మనలను కోరుతున్నాడు! మనం పరిశుద్ధమైన ఆలోచనను, పరిశుద్ధమైన స్వభావ లక్షణాలను, పరిశుద్ధమైన అలవాట్లను మనం అనుదినం

పెంపొరజేసికోవాలి. ఇది బైబిలు స్టడీ, ప్రార్థన, ఉపవాసము, ఒంటరితనం, సరళత్వం, కృతజ్ఞత, ఒప్పుకోలు అనే దైనిక చర్యలవలన వస్తుంది! దేవుడే లేకున్నట్టయితే మన జీవితాలకు అర్థం లేదన్నట్టు మనం జీవించాలి! మన కొరకు ఎవడూ నడవడు. మనకొరకు మనమే నడవాలి. దేవునితో వ్యక్తిగతమైన బాంధవ్యాన్ని మనకు మనమే పెంచుకోవాలి.

## బైబిలు

అనుదినం బైబిలు చదవడం తప్పనిసరి అవసరం. దేవుడు దేవుడైయున్నట్టయితే (ఆయన అయ్యున్నాడు) మరియు నరుడు నరుడే అయ్యున్నట్టయితే (అతడు అయ్యున్నాడు) అప్పుడు, దేవుడు మాట్లాడినప్పుడు మానవుడు ఆలకించాలి. మనకు బయల్పాటే కావాలి కాని ఊహ అవసరంలేదు. మనం దేవునితో మాట్లాడడంకంటె, దేవుడు మనతో మాట్లాడడం ముఖ్యం. బైబిలు దైవప్రేరేపితమైన, స్థిరమైన, అధికారపూర్వకమైన దేవుని వాక్యమైయుంది. "అలాగు వ్రాయబడింది"; "యెహోవా సెలవిచ్చునదేమనగా"; "యెహోవా యొద్దనుండి సమాచార మేమి?" అని ఉండాలి. దేవుడు ఏమి ఆలోచిస్తున్నాడు, దేవుడు ఏమి చెప్పుతున్నాడనేదే ప్రాముఖ్యం. మనం జవాబు చెప్పవలసిన ప్రశ్న యిక్కడ ఉంది: "బైబిలు దేవుని గ్రంథమేనా?" లేనట్టయితే భూమిమీద ప్రత్యక్షత లేదు, అధికారం లేదు, నిత్యత్వపు ప్రమాణమేదీ లేదు. ఇది లేకుంటే, సంపూర్ణమైన సత్యమేదీ లేదని చెప్పే సందేహవాదులు రైటౌతారు. దానివలన లోకానికి అర్థంకాని, విలువగాని లేక గమ్యంగాని ఉండదు. అప్పుడు నిత్యత్వపు విలువలుగాని ప్రతిఫలం కాని ఉండదు. బైబిలు నిజంగా దేవుని వాక్యమే అయ్యుంటే, అప్పుడు అది మహా ఘనమైన దీవెన ఒకవైపు, మహా ఘనమైన బాధ్యత మరొకవైపున తెలియజేస్తుంది. మనం బైబిలు పట్టుకున్నప్పుడు మన చేతులు, హృదయాలు వణకాలి (యెషయా 66:1, 2). బైబిలు బైబిలే అయితే దేవుని ఆయన మాటతోనే మనం అంగీకరించవలసియుంటుంది. మన దైనిక నడకకు బైబిలు కడపటి, అత్యధికమైన అధికారమైయుంది. మనం వాక్యానికి సేవకులమైయుండాలే కాని వాక్యానికి యజమానులమై ఉండకూడదు. మనం "బైబిలు ప్రేమికులమై"యుండాలి. మనం అంగీకరించినా, అంగీకరింపకపోయినా బైబిలు దేవుని గ్రంథమైయుంది.

బైబిలు అనుదినం చదవడానికి మనం ఎందుకు అశ్రద్ధ చేస్తాం? మనం క్రైస్తవ జీవితం జీవించడంలో తప్పిపోడానికి అదే కారణమైయుండవచ్చు. "ఎన్నడు చదువబడని అతి మిక్కిలిగా అమ్మబడేది" అని బైబిలు పిలువబడుతుంది. పదిలోని తొమ్మిది అమెరికా యిండ్లలో బైబిల్లు ఉన్నట్టు చెప్పబడుతుంది. అయినా అమెరికావారు "బైబిలు విద్యా విహీనులుగా" ఉంటారట. మన జీవితాల మీద దాని ప్రభావం పడనీయకపోయినా, సెంటిమెంటల్ కారణంగా బైబిలును మనం పట్టుకుంటాం. సంఘం లోకానికి యిచ్చే దృశ్యమైన ఈవి బైబిలే (2 తిమోతి 3:16). దేవుని వాక్యాన్ని ఎరుగకపోవడం అనే "కరవును గూర్చి" ఆమోసు తెలిపాడు (ఆమోసు 8:11). దేవుని ప్రజలు "జ్ఞానం లేనివారై" నశించారు (హోషేయ 4:6). ఆత్మసంబంధమైన భక్తి "ఉన్నప్పుడు" నేడు గాఢమైన లేక లోతైన బైబిలు స్టడీ "లేకుండ పోతుంది." మనం దోషభరితమైన ఆత్మ సంబంధమైన భోజనం పెట్టబడుతున్నాం.

దేవునియెదుట భక్తిహీనంగా కనబడేదానికంటే మనుష్యుల యెదుట "తప్పు రాజకీయాల్లో" కనబడడానికి జనులు భయపడుతున్నారు. అనేక మార్లు మనకు పైకి భక్తి మాత్రమే ఉంటుంది. నవ్యతలో దైవశాస్త్రం ఎక్కువ శ్రద్ధ చూపుతుంది. మన కన్నులయెదుట దేవుని భయము లేదు. క్రైస్తవులు "ఒకే గ్రంథానికి" చెందినవారు. మనం వాక్యంవలన జన్మించాం; వాక్యంవలననే మనం ఎదుగుతాం. దేవునియందు బైబిలు సంబంధమైన జ్ఞానం లేకుండ ఆత్మ సంబంధమైన లోతులను పెంచలేం. దైనిక నడక "వాక్య – కేంద్రం దాల్చినదైయుండాలి."

క్రీస్తునందున్న శిశువులకు పాలు కావాలి (హెబ్రీ. 5:12–14; 1 కొరింథీ. 3:1–3; 1 పేతురు 2:1–3). ఆత్మకు దేవుడు నియమించిన ఒకే భోజనాన్ని బైబిలు సరఫరా చేస్తుంది. బైబిలు యివ్వబడింది మన జ్ఞానాన్ని పెంచుకొనడానికి కాదు, మన జీవితాలను పెంచుకొనడానికి. వాతావరణ సూచికలా బైబిలును ఉపయోగించకు! వ్యక్తిగతమైన ఎదుగుదల అనే ఆలోచనను మనం అభినందిస్తాం, అయినా దాన్ని సాధించలేం ఎందుకంటే నిజమైన ఎదుగుదల బాధాకరమైనదియు విలువైనదియునైయుంది. నా దైనిక నడకయొక్క లోతులేని తనానికి నేను సిగ్గుపడుతున్నా. నేను బైబిలు తెరిచినప్పుడు, నేను ఎంత తక్కువగా ఎరిగియున్నాను అనే తలంపు నాకు భయం పుట్టిస్తుంది! కేవలం ఆ గ్రంథం మాత్రమే మనకు ఆత్మ సంబంధమైన ఆరోగ్యాన్ని ఎదుగుదలను యిస్తుంది. నేను దీవించబడ్డాను, నేను పసితనం నుండి బైబిలు నాకు గ్రంథంగా ఉండిపోయింది.

మనం ఎదిగేకొలది, పాలనుండి బలమైన ఆహారానికి వచ్చి తీరాలి. శిశువులకు పాలు బహు ఉత్తమమైన ఆహారమే; అయితే అది పెద్దవారిని నిలబెట్టలేదు. "పాలు త్రాగేవారి" నుండి "బలమైన ఆహారం తినేవారి"గా మనం ఎదుగుతాం. "అక్షరం"నుండి "ఆత్మ" వద్దకు మనం ఎదుగుతాం. ఒకడు బైబిలును ఎంతవరకు కలిగినవాడైయున్నాడో అతడు అంతవాడే అయ్యుంటాడు. దానిచేత జీవించి, దానితో చనిపోయే గ్రంథం బైబిలు. అనుదినము ఆత్మను పోషించుకొనడానికి దానిని చదువు.

వెడల్పు, లోతుల కొరకు బైబిలు చదువు. యుక్తమైనదై ఉండాలంటే, నిత్యమైన వాటిని ఉపదేశించాలి. బైబిలును ట్రీట్ చేసినట్టే యితర గ్రంథాలను ట్రీట్ చేసినట్టయితే వారు ఏమియు ఎరుగనివారైయుంటారు. బైబిలుతో ఆరంభించు, బైబిలుతో నిలిచియుండు, బైబిలుతోనే అంటుకుపో. దాని అధికారము, దాని పునాది, దాని చరిత్ర మీద ప్రతి మతం నిలిచియుంటుంది. దీనికి సంబంధించిన ప్రశ్నలు ఆ మతాన్ని పరీక్షించుకోవలసి ఉంటుంది.

> … పరిశుద్ధలేఖనములను బాల్యమునుండి నీవెరుగుదువు గనుక, నీవు నేర్చుకొని రూఢియని తెలిసికొన్నవి యెవనివలన నేర్చుకొంటివో ఆ సంగతి తెలిసికొని, వాటియందు నిలుకడగా ఉండుము. దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడి యుండునట్లు, దైవావేశమువలన కలిగిన ప్రతి లేఖనము, ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పు దిద్దుటకును, నీతియందు శిక్ష చేయుటకును ప్రయోజనకరమైయున్నది (2 తిమోతి 3:15–17).

(1) ఎలా రక్షింపబడాలి, (2) ఎలా ఎదగాలి, (3) ఎలా ప్రయోజనంగా ఉండాలి అనేవాటిని బైబిలు బోధిస్తుందని పౌలు అన్నాడు. బైబిలు అభ్యాస సంబంధమయ్యింది. అనుదినం ఇరవైయయిదు అధ్యాయాలు చదవడం నాకు అలవాటు. పాత నిబంధనను మూడు సార్లు, క్రొత్త నిబంధనను అయిదు లేక ఆరు సార్లు చదివేలా యిది నాకు ఒక సంవత్సరంలో సహాయపడుతుంది. "అన్ని

విషయములలో ప్రభువును సంతోషపెట్టునట్లు, ఆయనకు తగినట్టుగా నడుచుకొనవలెననియు, ఆనందముతోకూడిన పూర్ణమైన ఓర్పును, దీర్ఘశాంతమును ...” (కొలస్సీ. 1:10).

## ప్రార్థన

ప్రార్థనపై నా గత రచనలోని ప్రారంభ ప్రతిపాదన: “నేను ప్రార్థనయందు నమ్మిక యుంచడం లేదు ... నేను దేవునియందు విశ్వాసముంచుచున్నాను; గనుక నేను ప్రార్థిస్తున్నాను” అనేది. ఇది గారడీని, మూఢ నమ్మకాన్ని, తప్పు తెలియకుండ అరికట్టడాన్ని లేకుండ చేస్తుంది. క్రైస్తవుని ఎదుగుదల కొరకు బైబిలు చదవడం ప్రార్థించడం అనేవి తప్పనిసరి. అవి మన పెద్ద సమస్యలను పరిష్కరిస్తాయి. ప్రార్థన రైటైయున్నప్పుడు, సమస్తమును రైటైయుంటుంది. ప్రార్థన నిస్సహాయత. సర్వశక్తుడగు దేవునికి చేయు నరుని ప్రార్థన బహు బలీయమైనదైయుంటుంది. సంఘ అభివృద్ధికి “నూతన ఆలోచనలు” అవసరం లేదు; మనకు దేవుడూ, ఆయన చిత్తమూ కావాలి. ప్రార్థన లేమి మహా గొప్ప పాపమై ఉంది. ప్రతిదానివలెనే ప్రార్థించడంవలన మనం ప్రార్థనను నేర్చుకుంటాం. ప్రార్థన వాక్ చాతుర్యపు పద్యం కాదు. ఎవనిని ఒప్పించాలనే దురుద్దేశంతో చేసేది ప్రార్థన కాదు. నీ మోకాళ్లమీదికి ఎంత త్వరగా ఒరగగలవో అంత త్వరగా ఒరుగు.

నా పుస్తకం వ్రాయడంలో, నేను మూడు గొప్ప సత్యాలు నేర్చుకున్నాను:

> నేను దేవునితో మాట్లాడగలను.
> నేను దేవునితో నీ గురించి మాట్లాడగలను.
> నేను నీకు చేయగల మహా గొప్ప కార్యం నీ కొరకు ప్రార్థించడమే.

దేవుడు నా జీవితంలో పని చేస్తున్నాడు! అలాటి జ్ఞానము నాకు అందదు. మనము మరి ఎక్కువగా ఎందుకు ప్రార్థించకూడదు?

మత సంబంధంగా రెండు సంగతులు “లోపల” ఉన్నాయి: (1) దేవదూతలు (2) ప్రార్థన. దురదృష్టవశాత్తు, వారి వర్తింపు ఆకర్షవంతంగా, కుతూహలంగా, మూఢ నమ్మకంగా ఉంటుంది. నేటి సంఘం, ప్రార్థన తప్ప మరి సమస్తం చేస్తుంది. అవును, “ప్రార్థన దినాన్ని” వృద్ధి చేద్దాం; అయితే బుధవారం రాత్రి కూడిక మాత్రం “ప్రార్థనకు కూడే రాత్రి” యికను ఏ మాత్రము కాదు. మన “పెద్ద ఆదివారాలు” ప్రార్థనమీద కట్టబడినవి కాదు! సంఘంలో ప్రభువుకు ఒక గుంపు కూడా కూడకపోవడం విచారకరం. నీవు నీ ప్రార్థనా జీవితంలో ఎదుగుతున్నావా? నీ ప్రార్థన నీ జీవితాన్ని మార్చుతుందా? నీవు రాత్రి అంతా ఎప్పుడైనా ప్రార్థించావా? నేటికంటే రేపు, దేవుడు ఏ విధంగాను వ్యత్యాసంగా ఉండడు. మనపట్ల ఆయన ప్రేమ అలాగే ఉంటుంది. దేవుడు ప్రతి క్రైస్తవుని ప్రార్థన విని జవాబిస్తాడు. సమస్య జవాబు పొందని ప్రార్థన కాదు. సమస్య ఏమంటే ప్రార్థించని ప్రార్థన. “మీరు అడుగనందున మీ కేమియు దొరుకదు” (యాకోబు 4:2బి). మనం పొందగోరే దానికంటే ఎంతో ఎక్కువగా దేవుడు యియ్య నిష్టపడతాడు.

## ధ్యానం

మన లోకము గుంపులు, శబ్దము, తొందరమీద శ్రద్ధ కలిగియుంది. మనం ఎక్కువ "విరామంలేని స్థితిలో" మునిగియున్నాం. "పరుగుల మీద" గాఢమైన భక్తిని పుట్టించలేం. సంఘంలో సహా ధ్యానం నిర్లక్ష్యపెట్టబడింది. ఇప్పుడు వ్యాపారంలో కూడా తిరిగి ధ్యానం వచ్చింది. దీనికి మనకు నవ్వు రావాలి. అది తప్పు కడకు కార్య నిర్వాహకులు సహితం ధ్యానాన్ని క్రమతో ప్రోత్సాహిస్తున్నారు. శరీరానికి వ్యాయామము ఎలాటిదో ధ్యానము మనస్సుకు అట్టిదే. ఏదియెలాగున్నా, ఈలాటి ధ్యానము శరీర మనస్సుకు విరామంగా ఉంటుందే గాని – ఆత్మ యొక్క శీలానికి కాదు. ఇది తూర్పు దేశాల మిస్టిసిజంనుండి (మర్మయోగం) దొంగిలింపబడింది.

తూర్పు దేశాల ధ్యానం మనస్సును ఖాళీచేసే ప్రయత్నమైయుండగా, క్రైస్తవ ధ్యానం ఖాళీచేసిన దాన్ని నింపుకునేదైయుంది. తూర్పు దేశాల మర్మయోగం లోకంనుండి బాంధవ్యాన్ని తొలిగించుకొనడానికి సంబంధించినదైయుండగా, క్రైస్తవ విశ్వాసం లోకంలో పనిని ముమ్మరం చేసేదైయుంటుంది. అది స్థిరంగా జీవితంలో నాటుకునేవరకు, నిజం లేకుండ ధ్యానం వ్యర్థమైనదౌతుంది. ధ్యానానికి పర్యాయపదం "నెమరువేయడం." "ఆవు నెమరువేయడం" అంటే పల్లె ప్రజలకు బాగా తెలుసు. పరిశోధన వాస్తవాలను సమకూర్చు తుంది, ధ్యానం వాటిని "నెమరువేస్తుంది." ధ్యానం తటస్థమైనది. కర్మలో, విషయంలో ప్రయోజనం కలుగుతుంది. దావీదు దేవుని ధర్మశాస్త్రాన్ని ధ్యానించాడు (కీర్తన. 1:2; 119:97). ధ్యానము దేవుని మీదను ఆయన వాక్యం మీదను ఉండాలి.

ధ్యానము తరచుగా బైబిలు చదివేలాటిది కాదు. యేసు తూర్పు దేశాల మర్మయోగి కాదు. ఆయన ధ్యానించినట్టు చెప్పబడలేదు. పేతురు, యాకోబు, యోహానులు దీనిని ప్రత్యేకించి ఉపయోగించనూ లేదు. "వీటిని మనస్కరించుము" అని పౌలు తిమోతికి తెలిపాడు (1 తిమోతి 4:15); "మెట్టుకు సహోదరులారా, యే యోగ్యతయైనను మెప్పైనను ఉండినయెడల, ఏవి సత్యమైనవో, ఏవి మాన్యమైనవో, ఏవి న్యాయమైనవో, ఏవి పవిత్రమైనవో, ఏవి రమ్యమైనవో, ఏవి ఖ్యాతిగలవో, వాటిమీద ధ్యానముంచుకొనుడి" (ఫిలిప్పీ. 4:8).

దేవుని సన్నిధిలో విశ్రమించు. నెమ్మదిగా ఉండు. పరిశోధించు, ఆలోచించు, లోతుగా త్రవ్వు. ప్రయాసపడువారికి దేవుడు తన చిత్తాన్ని బయలుపరచుతాడు (యోహాను 7:17). ధ్యానించడంవలన ధ్యానించడాన్ని నీవు నేర్చుకుంటావు. యెహోవాయందలి భయం క్షణిక ఉద్వేగంతో కూడింది కాదు, జీవిత కాలాంతంవరకు కొనసాగే నేర్పు పొందిన ప్రవర్తనయైయుంది.

## వచ్చి, నాతో నడువుము.

"కావున మేము అధైర్యపడము; మా బాహ్య పురుషుడు కృశించుచున్నను, ఆంతర్య పురుషుడు దిన దినము నూతనపరచబడుచున్నాడు. మేము దృశ్యమైనవాటిని చూడక అదృశ్యమైనవాటినే నిదానించి చూచుచున్నాము ... ఏలయనగా దృశ్యమైనవి అనిత్యములు అదృశ్యమైనవి నిత్యములు" (2 కొరింథీ. 4:16-18).